వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టీడీపీ నేత గంటా నరహరి

## వైసీపీలో చేరిన గంటా నరహరి



రాజంపేట అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం ఆశించిన పారిశ్రామిక వేత్త గంటా నరహరి ఊహించని రీతిలో వైసీపీలో చేరారు. విజయవాడలో మంగళవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిసమక్షంలో గంటా నరహరి పార్టీలో చేరారు. నరహరికి వైసీపీ కండువా వేసి పార్టీలోకి సీఎం ఆహ్వానించారు.

## కడప నగరంలో కడప జన సైనికుల ఆత్మీయ సమావేశం...

జనసేన రాయలసీమ ఎన్నికల కార్యక్రమాల కమిటీ రాయలసీమ కో కన్వీనర్ రంజిత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం...ఆత్మీయ సమావేశానికి హాజరైన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, బిజెపి నాయకులు సుబ్బారెడ్డి, చలపతి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జనసేన నాయకులు తుంగ రమణ.. కార్యక్రమం లో పాల్గొన్న జనసేన నాయకులు అబ్బన్న గారి రాజగోపాల్, సాయి కృష్ణ ఆచారి, రాజశేఖర్, బాలు నాయక్, కుమార్ నాయక్, మనీ, సాయి స్వరూప్, సిద్ధార్థ, తోట సుమన్, లోకేష్, సద్దాం, రామకృష్ణ, దేవకుమార్, వంశీకృష్ణ...



### నేడు చంద్రబాబునాయుడు

# మదనపల్లెకు రాక

**బెంగుళూరు బస్టాండులో ప్రజాగళం సభ విజయవంతానికి అభ్యర్థి షాజహాన్‌బాషా కృషి**





మదనపల్లె, మార్చి 26 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడుబుధవారం సాయ ంత్రం మదనపల్లెకు విచ్చేస్తున్నారు. పట్టణంలోని బెంగు ళూరు బస్టాండులో నిర్వహించే ప్రజాగళం బహిరంగసభ విజయవంతానికి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా విశేషంగా కృషి చేస్తున్నారు. మంగళవారం ఆయన నివాసం వద్ద నియోజకవర్గంలోని జనసేన, టిడిపి, కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్‌బాషా మాట్లాడుతూ నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ చంద్రబాబు ప్రజాగళం బహిరంగసభకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని పుత్తూరు నుంచి హెలిక్యాప్టర్‌లోమదనపల్లెకు విచ్చేస్తారన్నారు. హెలిప్యాడ్ నుంచి బస్సుయాత్ర ద్వారా బెంగుళూరు బస్టాండుకు విచ్చేసి అక్కడ ముస్లింలు సాయంత్రం 6.30గంటలకు ఏర్పాటు చేసే ఇఫ్తార్‌విందులో పాల్గొంటారన్నారు. అక్కడ నుంచి బస్టాండులోనే ప్రజాగళం బహిరంగసభ నిర్వహిస్తారన్నారు. మదనపల్లెకువలువరాలు కురిపించ నున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా టిడిపి అధికారం లోకి రాగానే జిల్లా కేంద్రంగా ప్రకటిస్తారన్నారు. ఎన్నికల నేపథ్యంలో భాగంగా మదనపల్లెకు విచ్చేస్తున్న చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయాలని కోరారు. సభ అనంతరం చంద్రబాబునాయుడు మదనపల్లెలోనే రాత్రి బస చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామచిన్నబాబు, నాదేళ్ళ విద్యాసాగర్, ఆర్‌జె.వెంకటేష్,నాయకులునీలకంత, సిద్దప్ప, భవానిప్రసాద్,ఎస్ఎ.మస్తాన్,పఠాన్‌ఖాదర్‌ఖాన్, నాగూర్‌వలి,షంషీర్,జేసిబి ఈశ్వరయ్య నాయుడు, మదుసూదన్‌రెడ్డి, నిమ్మనపల్లె, రామసముద్రం, రూరల్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి విజయానికి బూత్‌కమిటీలే ఆయుపట్టు

## ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి



మదనపల్లె(ములకల చెరువు), మార్చి 26 ప్రభాతవార్త : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి బూత్ కమిటీలే ఆయుపట్టు అని నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసిరిపల్లె జయచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మొలకలచెరువు పార్టీ కార్యాలయంలో బి.కొత్తకోట బూత్‌కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులు బేదబావాలు మరిచి వైకాపా అరాచకపాలనను తరిమికొట్టడానికి ఐక్యమత్యంతో కలిసి పనిచేయాలన్నారు. జనసేన, బిజెపి నాయకులు సహకారంతో ప్రచారం నిర్వహించి టిడిపి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిపొందితే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వైకాపాలో ఓటమి భయం నెలకొని అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. వారికి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. తంబళ్ళపల్లెలో టిడిపి జెండా ఎగురవేయాలన్నారు. బాబు ష్యూరిటి, భవిష్యత్తుకు గ్యారింటి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సి.గోపాల్, డి.నారాయణ, నాగరాజు, సిద్దప్పనాయుడు, మనోహర్‌నాయుడు, ఆనందరెడ్డి, గంజిమోహన్, వెంకటపతి, ఆంజినేయులు, చంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమమే వైకాపా అజెండా

## ... ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, మార్చి 26 ప్రభాతవార్త
ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అజెండా అని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీ చిలకవారిపల్లె, రేగంటివారిపల్లెల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు హారతులతో స్వాగతాలు పలికారు. అనంతరం ఆయన ఎన్నికల్లో వైకాపాను గెలిపిస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను ప్రజలకు ఇంటింటా పంచిపెట్టారు. వైకాపాను మళ్లీ గెలిపించి ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలన్నారు.

## నేడు ఇడుపులపాయ నుండి మేమంతా సిద్ధం బస్సుయాత్ర

2లో





## ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో పుట్టిన గడ్డకు ఏమి చేశాడో చెప్పగలడా

- రాజశేఖర్‌రెడ్డిని గెలిపించండి జగనన్నను గెలిపించండి అంటూ నాలుగు దఫాలు గెలిచిన శ్రీకాంత్‌రెడ్డి నియోజకవర్గానికి చేసిన మేలు చెప్పి ఓటు అడగగలడా
- 300 కోట్లతో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి)లో ఎక్కడ ఎంత ఖర్చు చేశాడో ఎమ్మెల్యే చెప్పగలడా
- అర్హులకందని జగనన్న కాలనీలు
- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

2లో



## అశేష జనసంద్రంలో వెంకటరమణస్వామి రథోత్సవం గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన పురవీధులు

2లో

## సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సిబ్బంది కొరత -క్రయ విక్రయాలు నత్తనడకన

### ప్రజలకు అందుబాటులో లేని

# వరదకు ఓటు అడిగే నైతికత లేదు

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 26, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో లేని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదనివైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం 29వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014-19 చంద్రబాబు పాలనలో టిడిపిఅభ్యర్థి వరా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టారో ప్రజలకు స్పష్టం చేయాలని ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసిన సమాధానం లేదన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే స్వర్గీయ డాక్టర్ వైఎస్‌రాజశేఖర్ రెడ్డి పాలనలో తప్ప చంద్రబాబు పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న వరద వైయస్సార్ పాలనలో జరిగిన అభివృద్ధిని కాకుండా చంద్రబాబు పాలనలోచేసిన అభివృద్ధి గురించి చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే ఒక వైయస్సార్ మరియు జగన్ పాలనలోనే అని స్పష్టం చేశారు. 2019 నుండి 24వరకు ప్రొద్దుటూరునియోజకవర్గ ప్రజల జీవితాలతో సంబంధం లేకుండా కనీసం అందుబాటులో కూడ లేని వరద ఆరు నెలల ముందు ఎన్నికల్లో పోటీ చేసి ఓటు అడిగేందుకు ప్రజల ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకుఏమిమేలు చేశామని చెప్పి వరద ఓటు అడుగుతాడని ప్రశ్నించారు. 25ఏళ్ల అధికారం అనుభవించి ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చని వరద ప్రజలను ఓటు అడిగే నైతికత లేదని విమర్శించారు. 2019 ఎన్నికలలోవిజయం సాధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా సుమారు 1700కోట్లు నేరుగా మహిళల ఖాతాలలో నగదు జమచేసిన ఘనత సీఎంజగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గడిచి ఐదేళ్ల కాలంలో ఒక్క ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే సంక్షేమ అభివృద్ధి మూడువేల కోట్లు అందించామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారుమునిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, బలిమిడి చిన్నరాజు, రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.










## టీడీపీకి సాయినాథ్‌శర్మ రాజీనామా

- ఆత్మీయ సమావేశంలో వెల్లడి



కమలాపురం, మార్చి 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో టీడీపీకి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్‌శర్మ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం తనకు మద్దతుగా వచ్చిన వారందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలు నాకు ఎల్లప్పుడు కావాలని మీ అందరి శ్రేయస్సు కోసం నేను సిద్ధమేనని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రెడ్డెం వెంకట సుబ్బారెడ్డి, పెద్దచెప్పలి ఎంపీటీసీ నాగరాజాచారి, ఎస్సీ నాయకులు నామాల సోదరులు, పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పుష్పగిరి పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షణ

## శ్రీ వెంకటలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణి



ఖాజీపేట, మార్చి 26, ప్రభాతవార్త: భక్తి శ్రద్ధలతో పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులందరికి శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి చేసిన ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్ రెడ్డి. పరమపవిత్రమైన పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో గిరి ప్రదక్షణ ప్రారంభించి సంవత్సరం పూర్తి కావడంతో మొదటి వార్శికోత్సవాన్ని వైభవంగా నిర్వహించిన పుష్పగిరి తీర్ధ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలోప్రొద్దుటూరుకు చెందిన శ్రీశ్రీశ్రీ శివధర్మానంద సరస్వతి మాతాజీ, గిరి ప్రదక్షణ వ్యవస్థాపకుడు, ప్రముఖ న్యాయవాది సట్టి భారవిలు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి పాలుపంచుకున్నారు. సేవా ధృక్పథంతో దాతలు పోలు ఓబుల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి రైస్‌మిల్లు ఖాజీపేట, పిచ్చిపాటి మధుసూధన్ రెడ్డిల సహకారంతో శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులందరికి మజ్జిగఅందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, ట్రస్ట్ సభ్యులు స్వయంగా పాల్గొని భక్తులకు మజ్జిగ పంపిణి చేశారు.

## 29వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ



ప్రొద్దుటూరు, మార్చి 26, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడురాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు ఇంటింటి ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రొద్దుటూరునియోజకవర్గంలో ఎమ్మెల్యే రాచమల్లు నేతృత్వంలో వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తూ ప్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో

మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు షేక్ కమాల్‌బాష, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, స్ధానిక వైసీపీ నాయకులు ధనియాల గంగాధఢ్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, 31వ వార్డు వైసీపీ ఇంచార్జ్ బలిమిడి చిన్నరాజు, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జమాలయ్య ఉరుసు ఉత్సవాలు



దువ్వూరు, మార్చి 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ జమాలయ్య స్వామి దర్గా ఉత్సవాలు 2రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ప్రొద్దుటూరు,కర్ణాటకకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాలో ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే ఉరుసు ఉత్సవాలలో భాగంగా సోమవారం గంధం, మంగళవారం ఉరుసు జెండా మెర్వాని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగేఅలాగే బండలాగుడు పోటీలు నిర్వహించగా కడప ఖాదర్‌ఖాన్ కొట్టాలకు చెందిన బావనశ్రీ ఎద్దులు ప్రధమస్ధానం లాగి 30వేల రూపాయలు గెలుచుకున్నాయి. అలాగే రెండవ స్ధానాన్ని ప్రొద్దుటూరుకు చెందిన కేశవ్ ఎద్దులు20వేలు రూపాయలు, చెన్నూరుకు చెందిన సతీష్‌రెడ్డి ఎద్దులు 10వేల రూపాయలు,ప్రొద్దుటూరు తిమ్మయ్య కాలనీకి చెందిన తేజేశ్వర్ రెడ్డి ఎద్దులు 4వ స్ధానం లాగి 5వేలలు గెలుచుకున్నారు. ఈపోటీలలో 14జతలఎద్దుటు పాల్గొననా ఒకదానికొకటి పోటీలలో రసవత్తరంగా సాగాయి. ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

## 382మందిక వైద్య పరీక్షలు



దువ్వూరు, మార్చి 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద 382వ ంందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు హేమలత,శ్రీలలిత, గౌతమ్‌లు పాల్గొన్నారు. వీరికి వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి అవసరం అయిన మందులను రోగులకు అందజేశారు. అలాగే కంటి వైద్య సహాయకుడు చంద్రమౌళి 49మందికి కంటి పరీక్షలు నిర్వహించి వీరిలో45మందికి కంటి అద్దాలు అవసరం అని గుర్తించారు. మిగతావారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, విజయకుమారిలు పాల్గొన్నారు.

## ఎటువంటి ఆధారాలు లేని నగదు సీజ్

కమలాపురం, మార్చి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దచెప్పలి రహదారిలో మహేష్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు, రసీదులు లేని రూ.1.24లక్షలు నగదు తీసుకెళ్తుండడంతో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీలో భాగంగా సీజ్ చేసినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అనిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.50వేలకు మంచి డబ్బులు తీసుకెళ్లరాదని వాటికి సంబంధించిన బిల్లులు, ఆధారాలు లేకుంటే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజలను మరోసారి మోసం చేసేందుకే

# జగన్ సిద్ధం సభలు

### రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్

### తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు, మార్చి 26, ప్రభాతవార్త: రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ప్రజలను మోసం చేసే ప్రయత్నంలో భాగంగా మేము సిద్ధం సభలను నిర్వహిస్తున్నారని రాష్ట్ర తెలుగుయువత అధికారప్రతినిధి నల్లబోతుల నాగరాజు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకే జగన్ సిధమయ్యాడు అని నిలదీశారు. ఈనెల 27 నుండి ఏప్రిల్ 21వరకు ఇడుపులపాయనుండి నిర్వహిస్తున్న బస్సుయాత్రలో భాగంగా మరోసారి తనకు అవకాశం ఇవ్వాలంటే 27న ప్రొద్దుటూరులో మొదటగా నిర్వహిస్తున్న మేమే సిద్ధం సభలో సీఎం జగన్ 2019 ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చినహామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలవరం పూర్తి చేశారా రాజధాని పరిస్ధితి ఏమిటి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెంబర్ విడుదల చేశారా ఏం చేశారని సిద్ధం సభలు నిర్వహిస్తున్నారనిఆయన నిలదీశారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అధికారం చేపడితే విధ్యార్ధులకు నాణ్యమైన విద్యను అందిస్తాననిఇచ్చిన హామీని జగన్ తుంగలో తొక్కాడని ఆయన విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో మద్య నిషేధం చేస్తానన్న హామీపై జగన్ సమాధానం చెప్పాలన్నారు. ఉన్నత చదువులు చదివే విధ్యార్ధులకు విదేశి విద్యా లేకుండా చేసిన ఘనతజగన్‌కే దక్కుతుందన్నారు. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రాన్ని ధ్వంసం చేశారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువతపట్టణ కార్యదర్శి అల్లా సాయిరాం, గోరె మరియు జనసేన నాయకులు వంశీ పాల్గొన్నారు.

## సబ్ రిజిష్టర్ కార్యాలయంలో

## సిబ్బంది కొరత-క్రయ విక్రయాలు నత్తనడకన



ముద్దనూరు, మార్చి 26, ప్రభాతవార్త:

స్ధానిక సబ్ రిజిష్ట్రర్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తకడకన నడుస్తుంది. ముద్దనూరు మండలం, ఎర్రగుంట్ల మండలం కలమల గ్రామం, కొండాపురంమండలాలు సబ్ రిజిష్టర్ కార్యాలయం పరిధిలో ఉండడంతో ముద్దనూరు మేజర్‌పంచాయతీ కావడంలో ఫ్లాట్ల రిజిస్ట్రేషన్, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ క్రయ విక్రయాలు జరుగుతుండడంతో స్ధానిక సబ్ రిజిష్టర్‌కార్యాలయంలో ఐదుగురు సిబ్బంది పనిచేయాల్సి ఉండగా ఇద్దరు సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తించడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ రోజుల తరబడి నడుస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొనిరిజిష్ట్రార్ కార్యాలయంలో తగినంత సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## టిడిపి పాలనలో వరద ప్రొద్దుటూరుకు ఒరగబెట్టిందేమి లేదు

## మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 26, ప్రభాతవార్త: టిడిపి ప్రభుత్వ పాలనలో ప్రొద్దుటూరుకు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఒరగబెట్టింది ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి మండిపడ్డారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద కాంగ్రేస్ ఉండగా స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రొద్దుటూరు కొంతవరకు అభివృద్ధి చెందిందని గతంలో చంద్రబాబు పాలనలో వరద ప్రొద్దుటూరులోఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. వైసీపీ పాలనలో ప్రొద్దుటూరు అభివృద్ధి గురించి ప్రస్తావించిన వరద చంద్రబాబు పాలనలో చేసిందేమిటో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మార్కెట్‌ను 53కోట్లరూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామని, నిర్మాణం వ్యయం స్ధలాన్ని డిజైన్‌ను బట్టి అంచనా వేస్తారని తెలిపారు. 3అడుగుల కాంక్రీట్ వేస్తే అవినీతి జరిగినట్లా అని ప్రశ్నించారు. శివాలయం, కెకె స్ట్రీల్ వైపు రూములు

వేశామని వాటి ద్వారా ఆదాయం వస్తుందని వివరించారు. కుందూ పెన్నా వరద కాలువను వరదరాజుల రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదో తెలపాలన్నారు. కేవలం కాంట్రాక్టర్ ద్వారా సొమ్ము చేసుకునేందుకే వరద కాలువనుపూర్తి చేయలేదన్నారు. ప్రొద్దుటూరు నియోజ కవర్గం కేవలం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైన నిజాలు తెలుసుకొనిఎవరి పాలనలో ప్రొద్దుటూరు అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.



## ఎన్నికల నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలి



దువ్వూరు, మార్చి 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధి ంచిన పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని ఎంపీడీఓ సుగుణ శ్రీఅన్నారు. మంగళ ‸వారం స్ధానిక ఎంపీడీఓ కార్యాల యంలో ఎన్నికల ప్రవర్తన నియ మావళి, మంచినీటి సమస్యపై చర్చించారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత మంచినీటి సమస్యకు ఇవ్వాలని, ఎక్కడైన నీటి సమస్య ఏర్పడితే 24గంటల్లో పరిష్కరించాలన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు ఎక్కడే కానీ రాజకీయ పార్టీల నాయకుల చిత్రపటాలు, బొమ్మలు, గుర్తులు ఉండరాదని తెలిపారు. అలా ఉన్నచోచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి శివప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ శివజ్యోతి సస్పెన్షన్ ఎత్తివేత

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ 33వ వార్డు కౌన్సిలర్ శివజ్యోతి, ఆమె భర్త కుతుబుద్దీన్‌పై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు. స్ధానిక సంస్థలఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఇరువురిని సస్పెండ్ చేసిన పార్టీ తిరిగి పార్టీలో యాక్టివ్‌గా ఉంటూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్‌నాయుడు అన్నారు.

## మహిళ అదృష్యంపై కేసు నమోదు



ముద్దనూరు, మార్చి 26, ప్రభాతవార్త: ముద్దనూరు మేజర్ పంచాయతీ పరిధిలోని చెన్నారెడ్డిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మిదేవి శనివారం ఉదయం పొలం దగ్గరికి వెల్లి అదృష్యమైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాలప్రకారం భర్త పనుల నిమిత్తం పొలం దగ్గరికి శనివారం ఉదయం వెల్లగా భర్తకు లక్ష్మిదేవి క్యారియర్ తీసుకువెల్లి ఇంటిటి తిరిగి రాకుండా అదృష్యమైంది. భర్త, బంధువులు చుట్టుప్రక్కల వారిని విచారించగా ఎటువంటి సమాచారంలేకపోవడంతో సోమవారం రాత్రి స్ధానిక అప్డేట్ పోలీస్‌స్టేషన్‌లో భర్త తాటి జగ్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ దస్తగిరి పేర్కొన్నారు. ఈమె గురించి ఎవరికైన ఎటువంటి సమాచారం తెలిపినస్ధానిక పోలీస్‌స్టేషన్‌లో 91211 00614అనే నంబరుకు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు.

## సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టీడీపీ నేత గంటా నరహరి

## వైసీపీలో చేరిన గంటా నరహరి

ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ పీవి మిధున్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడ ఉన్నారు. రాజంపేట ఎంపీ సీట్ కోసం గత ఏడాది తెలుగుదేశం పార్టీలో చేరిన నరహరి కొంత కాలం తర్వాత యూటర్న్ తీసుకొని రాజంపేట అసెంబ్లీ టికెట్ కావాలని రాజంపేటలో మకాం పెట్టారు. కొంతకాలం పార్టీ కార్యక్రమాల్లోచురుగ్గా పాల్గొన్న నరహరి డిశెంబర్ నుంచి నియోజకవర్గానికి దూరమయ్యారు. కొద్ది రోజుల క్రితం అనుకొని విధంగా తిరుపతి టికెట్ కోసం ప్రయత్నించి జనసేన అధినేత పవన్‌కళ్యాన్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. నరహరి చేరిన మరుసటి రోజే తిరుపతి టికెట్ జంగాలపల్లె శ్రీనివాసులుకు జనసేన ఖరారు చేసింది. దీంతో ముచ్చటగా మూడో పార్టీగా వైసీపీలో నరహరి చేరి సంచలనంగా మారారు. అయితే వైసీపీ కోసం ఏ నియోజకవర్గంలోనరహరి ఉంటారో జగన్ ఎలా నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## మహ్మద్ కుటుంబాన్ని పరామర్శించిన నల్లారి తనూజారెడ్డి



కలికిరి, మార్చి 26, ప్రభాతవార్త: కలికిరి పంచాయతీ రాయలసీమ ప్రైవేటు స్కూలు వీధిలో నివాసం ఉంటున్న మహ్మద్‌కుటుంబాన్ని మంగళవారం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి పరామర్శించారు. మహ్మద్ (టైలర్) నల్లారి కుటుంబానికి వీర విధేయుడు. అతను గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న నల్లారి తనూజారెడ్డి మహ్మద్ ఇంటికి వెళ్లి మహ్మద్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మహ్మద్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్త్యేశ్వర్, కలికిరి జనసేన అధ్యక్షుడు అస్లాం, టీడీపీ సీనియర్ నాయకులు ముస్తఫా హజరత్, నాయకులు రమేష్‌శెట్టి, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలు శాసనసభ బీజేపీ అభ్యర్ధిగా అవకాశం ఇవ్వాలి



కడప కార్పొరేషన్, మార్చి 26, ప్రభాతవార్త: బద్వేలు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని బొజ్జ రోసన్న బీజేపీ పెద్దలను కోరారు. మంగళవారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, రాష్ట్ర ఎన్నికల సహ ఇన్‌ఛార్జి సిద్దార్థ్ నాథ్ సింగ్, రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరిలను బద్వేలు నియోజకవర్గానికి చెందిన విశ్రాంత ఇంజినీరు బొజ్జ రోసన్న మర్యాదపూర్వకంగా కలిశారు. బొజ్జ రోసన్న మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయుటకు అవకాశం కల్పించాల్సిందిగా రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, బీజేపీ కడప జిల్లా ఇన్‌ఛార్జి దుద్దకుంట వెంకటేశ్వరరెడ్డి, కడప పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## పేదల భవిష్యత్‌ను మరింత

## గొప్పగా మార్చేందుకు మేమంతా సిద్ధం



కడప కార్పొరేషన్, మార్చి 26, ప్రభాతవార్త: జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని, పేదల భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించాలని వైకాపా నాయకులు పల్లెకొండు సంపత్, చైతన్య, వైఎస్‌ఆర్‌టీయూసీ జిల్లా నాయకుడు మల్లూరు జాషువాలు ప్రజలను కోరారు. మంగళవారం కడప నగరంలోని వైఎస్‌ఆర్ జిల్లా అధ్యక్షులు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రొద్దుటూరులో జరిగే మేమంతా సిద్ధం పోస్టర్‌లను కడప నగర మేయర్, కడప మరియు రాజంపేట పార్లమెంట్ల రీజనల్ కోఆర్డినేటరు సురేష్‌బాబు, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదు

## - ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది



రాయచోటి గ్రామీణ, మార్చి 26, ప్రభాతవార్త:

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల కమిషన్ గట్టి చర్యలను తీసుకుంటోంది. ఈ చర్యల్లో భాగంగా రాయచోటి పట్టణ శివారు ప్రాంతమైన ముసల్‌రెడ్డిపల్లె వద్ద ఈఆర్‌డీవో ఉషారాణి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని అలా ఏదైనా అత్యవసర సమయాల్లో నగదు అవసరమైతే సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణ కిశోర్, రామ్మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## 12వ డివిజన్‌లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, మార్చి 26, ప్రభాతవార్త:



కడప నగరంలోని 12వ డివిజన్ శ్రీ వాణివిద్యాలయంసందు కాలనీలో కడప నియోజకవర్గ టీడీపీ–జనసేన –బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలోభాగంగాబాబూ ష్యూరిటీ –భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. పలువురు డివిజన్ వాసులు తెదేపాలో చేరడంతో వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడూరు జనసేన కేటాయింపుపై అలకగా ఒక వర్గం

## - పొత్తు ధర్మం ఇదేనా అంటున్న జనసేన

చిట్వేలి, మార్చి 26, ప్రభాతవార్త: బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా రైల్వేకోడూరు ఎమ్మెల్యే టికెట్‌ను జనసేనకు కేటాయించారు. ఈ క్రమంలో పెనగలూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉన్నత పదవిలో రాణిస్తున్న డా.యనమల భాస్కర్ రావును జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ అభ్యర్థిగా ఖరారు చేశారు. సోమవారం సాయంత్రం రైల్వేకోడూరులో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో అన్ని మండలాల్లోని జనసేన నాయకులు హాజరయ్యారు. నేను ఏ పార్టీకి కోవర్టును కాదని, స్థానికుడైన నేను కోడూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని మీరంతా దీవించాలని భాస్కర్ రావు అభ్యర్థించారు. దీంతో పాటు తమ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు అతని మాటే మాకు శిరోధార్యం అంటూ మాజీ రైల్వేకోడూరు టీడీపీ బాధ్యులు కస్తూరి విశ్వనాథ నాయుడు తమ వర్గీయులతో కలిసి జనసేన పార్టీ విజయానికి కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు. కాగా పార్టీ గెలుపు భారం అంతా నాదే అంటూ టీడీపీలోకి ప్రవేశించి ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్న ముక్కా రూపానందరెడ్డి ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం వారి వర్గీయులు జనసేన అభ్యర్థి యనమల వైసీపీ కోవర్ట్ అంటూ సామాజిక మాధ్యమాలలో ఫొటోలు, వీడియోలతో హల్‌చల్ చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాల్లో అత్యధికంగా జనసేన పార్టీకి రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచే వచ్చాయని పాలకపక్షంపై ఉన్న వ్యతిరేకతకు తోడు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని పనిచేస్తే 20వేల మెజార్టీతో గెలుపు ఖాయమని జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇరు అధినేతలు గుర్రుగా ఉన్న తమనాయకులను బుజ్జగిస్తారా లేక దండిస్తారా లేక పార్టీ అభ్యర్థిని మారుస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

# సిద్ధం బస్సుయాత్రను జయప్రదం చేయండి



పులివెందుల, మార్చి 26, ప్రభాతవార్త ః

జిల్లాలోని ప్రొద్దుటూరులో బుధవారం జరగనున్న సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఇంటి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం బస్సు యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఈ యాత్ర ఇడుపులపాయ, నుండి ఇచ్చాపురం వరకు 21రోజుల పాటు జరుగుతుందన్నారు. బుధవారం సాయంత్రం ప్రొద్దుటూరులో బహిరంగ సభ జరగనుందని, ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగిస్తారన్నారు. కావున ప్రతి ఒక్కరు తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, నూర్‌బాషా కార్పొరేషన్ ఛైర్మన్ ఒ.రసూల్, వైస్‌ఛైర్మన్ హఫీజుల్లా, జేసీఎస్ కన్వీనర్లు చంద్రమౌళి,పార్నపల్లెకిషోర్, కౌన్సిలరు కోడిరమణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.... అభివృద్ధి చేస్తా

- రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాలి
- ప్రజలతో మమేకం అప్యాయతకు పలకరింపు
- వ్యూహాత్మకంగా రాముడి ప్రచారం



రాయచోటిటౌన్, మార్చి 26, ప్రభాత వార్త :రాయచోటి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు. రాయచోటి పట్టణం 22వ వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారిని అప్యాయతగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో రాజ్యాంగ వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయని వాటిని కాపాడుకోవడానికి అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. వైసిపి హయాంలో ప్రజలకు న్యాయం జరగలేదని, వైసిపి నాయకులు, అక్రమాలు అవినీతికి పాల్పడుతూ ఆస్తులు పెంచుతున్నారని ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పలు రకాల సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని రాంప్రసాద్‌రెడ్డి అన్నారు.

**ఘన స్వాగతం పలికిన ప్రజలు**

రాయచోటి పట్టణం 22వ వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారంలో రాంప్రసాద్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రచారానికి వచ్చిన ఆయనకు అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ బాణసంచా పేల్చుతూ సత్కారాలు, సన్మానాలతో ఆహ్వానం పలికి హారతులు పట్టారు. ఈ సందర్భంగా మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టో వారికి వివరించి, తాను ఎల్లప్పుడూ మహిళల మేలు కోరతానని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలుపుతూ రాంప్రసాద్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు ఆయనకు భరోసా ఇచ్చారు. ప్రచారంలో ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కుమారుడు రాహుల్‌రెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ ఎద్దుల ప్రసాద్, తెలుగుదేశం నాయకులు సంజీవరెడ్డి, రాజు, నాగరాజు, రెడ్డిశేఖర్, చిన్న మహేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఆనందనాయుడు, నాగేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక





బద్వేలు అర్బన్ మార్చి 26 :

ప్రభాత వార్త : బద్వేల్ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు, బద్వేల్ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా సముద్రాల రాధాకృష్ణ మూర్తి, సెక్రటరీగా దర్శి సుబ్బరాజా, ట్రెజరర్ గా మాలేపాటి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గా చలమల వెంకట సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కే.వీ సుబ్బారావు, గౌరవ సలహాదారులుగా మురళీధర్ రెడ్డి ని మంగళవారం బద్వేల్ పట్టణంలో జరిగిన సమావేశంలో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు తాత నరసింహమూర్తి, గౌరవ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్, సెక్రటరీ కే వెంకటేశ్వర్లు ట్రెజరర్ ఎం.సుబ్బారావు, మరియు కేశవరెడ్డిల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వారు తెలిపారు, గతంలో డ్రగ్గిస్ట్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్నటువంటి మురళీధర్ రెడ్డి గారు గత 12 సంవత్సరాల గా మెడికల్ స్టోర్ వారి సమస్యల పట్ల నిరంతరాయంగా అందుబాటులో ఉంటూ పలువురు ఆదర అభిమానాలు పొందారు. కడప జిల్లాలో డ్రగ్గిస్ట్ కెమిస్ట్ భవన నిర్మాణానికి కూడా వారు పలువురు దాతల సహకారంతో ఎంతగానో కృషి చేశారన్నారు. అయితే 2024 వ సంవత్సరంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరి కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సముద్రాల రాధాకృష్ణమూర్తి సెక్రటరీ దర్శి సుబ్బరాజా, ట్రెజరర్ మాలేపాటి సుధాకర్ తో పాటు పలువురు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నూతన కమిటీగా ఎన్నుకోవడం తమకు సంతోష కరంగా ఉందన్నారు. తాము మెడికల్ స్టోర్ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పలువురికి అందుబాటులో ఉంటామన్నారు. నూతన కమిటీగా ఎన్నుకోవడం పట్ల వారు పలువురికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మెడికల్ స్టోర్ యజమానులు పాల్గొన్నారు

# సముద్రాల రాధాకృష్ణ సేవలు అభినందనీయం

## - ఆవోప సెక్రటరీ సి.వి నాగేశ్వరరావు



బద్వేలు అర్బన్ మార్చి 26 : ప్రభాత వార్త : లాహిరి మెడికల్ స్టోర్ యజమాని సముద్రాల రాధాకృష్ణమూర్తి సేవలు మరువలేవని ఆవోప కమిటీ సెక్రటరీ బద్దెన కళాపీఠం ఉపాధ్యక్షులు సీ.వీ నాగేశ్వరరావు, రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ రత్నం అన్నారు, సముద్రాల రాధాకృష్ణమూర్తి నిరుపేద విద్యార్థులకు విద్యా అభివృద్ధి కోసం వారి ఎంతగానో చేయూతనిచ్చారన్నారు, కరోనా సమయంలో నిరుపేదలను ఆదుకోవడం జరిగిందని అలాగే బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ఆర్య వైశ్యులకు గతంలో ఎవరైనా ఆకస్మాత్తుగా మృతి చెందినప్పుడు నిరుపేద వైశ్యులు వైకుంఠ రథం లేక బయట మూడువేలు 4000 పెట్టి ప్రైవేట్ వెహికల్లో మృతదేహాన్ని తీసుకెళ్లే పరిస్థితి ఉండేది అన్నారు. అయితే వారి తండ్రి కీ!!శే!! సముద్రాల పెద్ద సుబ్బయ్య జ్ఞాపకార్థంతో సుమారు 13 లక్షల పైబడి శాంతి రథం ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అటువంటి సేవా తత్వం కలిగిన సముద్రాల రాధాకృష్ణమూర్తిని డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా జిల్లా కమిటీ వారు ఏకగ్రీవ ఎన్నుకోవడం ఎంతో సంతోషకరమన్నారు, అనంతరం వారు డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణమూర్తి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని ఆకాంక్షించు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టోర్స్ సిబ్బంది కందుకూరి రమేష్, దరిశా సురేష్ లు పాల్గొన్నారు

# వ్యాపార రంగంలో డేటా సైన్స్ కీలకం

## ఎ ఐ టి ఎస్ లోజాతీయ వర్క్ షాప్



రాజంపేట అర్బన్ మార్చి 26 ప్రభాతవార్త వ్యాపార రంగంలో డేటా సైన్స్ ఎంతో కీలకమని డేటా సైంటిస్ట్ పి. శ్రీరామ్ పేర్కొన్నారు . మంగళవారం బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో డేటా సైన్స్ అండ్ మిషన్ లర్నింగ్ టెక్నాలజీస్ మీద మూడురోజులు జాతీయ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రీసోర్స్ పర్సన్ గా పి శ్రీరామ్, డేటా సైంటిస్టు అండ్ బ్రాంచ్ మేనేజర్, ఇన్ ఫీ స్కిల్స్ ఎడుటెక్ ప్రైవేటు లిమిటెడ్ మాట్లాడుతూ డేటా సైన్స్ యొక్క ప్రాథమిక అంశాలు, అప్లికేషన్స్, ఒక డేటా ఆధారంగా వ్యాపారానికి సంబంధించిన ప్రజెంటేషన్ స్కిల్స్, ప్రోగ్రామింగ్ నాలెడ్జ్ ఎలా అభివృద్ధి చేసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటిఎస్ ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎం సుబ్బారావు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె భూపాలన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళలు మునిసిపల్ కార్యాలయం ముట్టడించారు

మైదుకూరు మార్చి 26, ప్రభాతవార్త : మునిసిపాలిటీ పరిధిలోని సర్యాయపల్లి రోడ్డు 11,12 వార్డులలో గత నెల రోజుల నుండి నీరు రాక పోవడంతో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నందుకు నిరసనగా మంగళవారం ఖాళీ బిందెలతో మహిళలు మునిసిపల్ కార్యాలయం ముట్టడించారు.అనంతరము కమీషనర్‌కు వినతీపత్రంసమర్పించారు.ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి మాట్లాడుతూ మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలో గత నెల రోజుల నుండి నీటి సమస్యల కోరకు మునిసిపల్ అధికారికి వినతి పత్రాలు ఇచ్చి,నిరసనలు తెలియ జేసిన నిమ్మకు నిరెత్తినట్లు ఉన్నారని,రోజుకు విధికి మూడు ట్యాంకర్లు నీరు అవసరమని కాని ఒక ట్యాంకర్ పంపడం వలన దేనికి సరిపడక కోటుకుంటున్నారని కావున దయచేసి మాకు మూడు ట్యాంకర్ల నీరుగాని లేదా బోరు గాని వేయ వలసినదిగా కోరారు, అలా కాని పక్షంలో మా సోంత ఖర్చులతో భోరు వేసుకునేందుకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫి,తెలుగు దేశం పట్టణ ప్రధాన కార్యదర్శి,షేక్ అక్బర్ 12వ వార్డు ఇంచార్జీ,మాచనూరు సుబ్బరాయుడు మరియు వార్డు మహిళలు బారీ ఎత్తున పాల్గోన్నారు.

# చంద్రబాబును కలిసిన ఆర్‌జె.వెంకటేష్



మదనపల్లె, మార్చి 26 ప్రభాతవార్త :ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని కుప్పంపర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ కలిశారు. మంగళవారం ఆయన కుప్పంకు వెళ్ళి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఆయన ఆర్‌జె.వెంకటేష్ సూచించినట్లు తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. బుధవారం మదనపల్లెలో చేపట్టే ప్రజాగళం సభను విజయవంతం చేయాలన్నారు.

## ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో పుట్టిన గడ్డకు ఏమి చేశాడో చెప్పగలడా

రాయచోటిటౌన్, మార్చి 26, ప్రభాత వార్త :

ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాల కాలంలో పుట్టిన గడ్డకు జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశాడో చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీ రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి లేని ప్రస్తుత ప్రభుత్వ పాలకుల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ముంపు వాసులు తీవ్రంగా నష్టపోయారని, నూతన ప్రాజెక్టులు నిర్మించకపోయినా గత ప్రభుత్వాల నిర్మించిన ప్రాజెక్టులను కాపాడే విషయంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందన్నారు. ఒక్కసారి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించండి, ఒక్కసారి జగన్‌ను గెలిపించండి అంటూ నాలుగు దఫాలుగా గెలిచిన వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేసిన మేలును చెప్పి తనను చూసి ఓటు వేయమని అడగాలన్నారు. 300 కోట్లతో పట్టణంలో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో ఎక్కడ ఎంత ఖర్చు చేశారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు. వెలిగల్లు ద్వారా అన్ని మండలాలకు నీటిని అందిస్తానని మాట మరిచిన శ్రీకాంత్‌రెడ్డి మండలాల్లో పర్యటించి తనకు ఓటు వేయమనే పరిస్థితులు ప్రస్తుతం లేవని ఆయన గుర్తు చేశారు. పట్టణంలో ఎటు చూసినా పేదలు, పేదరికం కనిపిస్తుంటే అర్హులకందని జగనన్న కాలనీల ఎందుకన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన భవనాల్లోనే పాలన కొనసాగిస్తున్నారే తప్ప జిల్లా కేంద్రంగా అయినప్పటి నుండి ఎటువంటి నూతన నిర్మాణాలను చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి రాయచోటిలో శ్రీకాంత్‌రెడ్డి పాలనలో ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో ఓటుతో వారే గట్టిగా బదులు ఇస్తారని అన్నారు.

## మల్లూరమ్మ తల్లీ.. ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ..

- తిరుణాల అత్యంత వైభవంగా జరగడం హర్షణీయం
- తిరుణాల సందర్భంగా మల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డిలు



చిన్నమండెం, మార్చి 2(ప్రభాతవార్త):

మల్లూరమ్మ తల్లీ... ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ అంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డిలు ప్రార్థించారు. మల్లూరమ్మ తిరుణాల సందర్భంగా మంగళవారం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన నేతలకు ఆలయ కమిటీ, దేవాదాయ శాఖాధికారులు,స్థానికప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికి వారి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థప్రసాదాలు అందజేసి దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జాతరలు తెలుగు సంస్కృతికి ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. వైభవంగా మల్లూరమ్మ తిరుణాల జరగడం హర్షణీయమన్నారు. జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ మల్లూరమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. పలు విందులకు హాజరైన శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలుః మల్లూరు తిరుణాల సందర్భంగా మల్లూరు కొత్తపల్లెలో సర్పంచ్ భూంసాని అంజలి లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ చక్రపాణిరెడ్డి, మిషన్ చంద్రారెడ్డి, దిన్నెమీదపల్లెలో కాంట్రాక్ట్ మేస్త్రీ గురునాధ, మల్లూరులో మాజీ సర్పంచ్ అమ్మాజీ, బెల్లంవాండ్లపల్లెలోవెంకట్రామిరెడ్డి,పిల్ల బయారెడ్డి, జల్లావాండ్లపల్లెలోఉపాధ్యాయుడురెడ్డన్న, కదిరివాండ్లపల్లెలో వండాడి సర్పంచ్ ముసల్‌రెడ్డి లుఇచ్చి నవిందులకుఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, దేవనాదరెడ్డిలుహాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులుబాబురెడ్డి,రంగారెడ్డి, ఎంపీటీసీ శ్యామ్, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మహేశ్వరరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, శివారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్



కడప కార్పొరేషన్, మార్చి 26, ప్రభాతవార్త: ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, పార్లమెంటు అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కల్యా సుధాకర్‌లు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు భార్య, పద్మావతి, కూతురు వినయ, ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. న్యాయ విచారణ జరపాలని మృతుని కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, నాయకులు త్రివిక్రమరావు, సుబ్బారావు, ఆదినారాయణ, నరసింహ, సంటెన్న పాల్గొన్నారు.

# అశేష జనసందద్రంలో వెంకటరమణస్వామి రథోత్సవం

## గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన పురవీధులు

రామసముద్రం, మార్చి 26 ప్రభాతవార్త : రామసముద్రం మండలం, చెంబకూరులో వెలసిన శ్రీగట్టు వెంకటరమణస్వామి తిరుణాలలో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండగగా నిర్వహించారు. భక్తులతో పురవీధులు పొలెత్తడం జరిగింది. గోవింద నామస్మరణలతో వీధులు మారుమ్రోగాయి. అలాగే అర్చకులు, కార్యనిర్వాహకురాలు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి తేరులో పురవీదుల్లో ఊరేగించడం జరిగింది. భక్తులు స్వామివారి రథం లాగడానికి తండోప తండాలుగా తరలివచ్చారు. గజ్జలవారిపల్లెకు చెందిన కోవా క్రిష్ణమూర్తి, కోవా రమణ,భక్తులకు మజ్జిగ పానియాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, కార్యనిర్వాహకులు, అశేషభక్తజనం పాల్గొన్నారు.

**పాసుపోర్ట్ పోయినది**

పత్తి విజయ్ కుమార్,తండ్రి పత్తి గోపయ్య డోర్ నెం 43-113-3-2 మొదటి అంతస్తు తేజస్కూల్ దగ్గర,ప్రకాష్ నగర్,చిన్న చౌక్,వైయస్సార్ కడప జిల్లా, ఏపీ,516002 నా పాస్ పోర్టు నెం E 4628960 పోయినది. దొరికినచో సెల్ నెం 7981086738 కు తెలుపగలరు.

# తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీలకు ప్రాధాన్యత

## - ముస్లీంలకు సంక్షేమ పథకాలు పెట్టింది టిడిపి - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, మార్చి 26, ప్రభాత వార్త :

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ సోదరులకు అనేక సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలన పథకాలు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని 6వ వార్డు కొత్తపల్లిలో మంగళవారం సాయంత్రం ముబారక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. 33వేల మందికి దుల్హన్ పథకం ద్వారా రూ. 165 కోట్లు విదేశీ విద్య కింద 527 మందిని విద్యార్థులను విదేశాలకు పంపించడం జరిగిందన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలు అన్నిటిని రద్దు చేసి మైనార్టీలకు మొండిచేయి చూపిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఒక్క మైనార్టీ సోదరుడికైనా ఆర్థిక సాయం అందించిందా అని విమర్శించారు. ఒక్క మసీదైనా కట్టారా అని రాంప్రసాద్‌రెడ్డి వైకాపా ప్రభుత్వాన్ని ప్రశించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే జనసేనతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. హజ్ యాత్రకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మించి విమాన సదుపాయాన్ని కల్పించామని, రాష్ట్రం విడిపోయాక కడప, విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టి 90 శాతం పూర్తి చేశామని, కానీ వాటిని ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. సమైఖ్య రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీని హైదరాబాద్ తీసుకొచ్చామని, విభజన తర్వాత కర్నూలుకు తెచ్చామని, ఖురాన్ స్ఫూర్తితో పేద ముస్లీంలైన 10 లక్షల మందికి రంజాన్ తోఫా, అలాగే ముస్లీంలకు 40 ఏళ్లుగా ప్రాధాన్యం ఇస్తూ వారికి న్యాయం చేసిన ఘనత టిడిపి అధినేత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. పట్టణంలోలోని కొత్తపల్లెలో 4వ వార్డులో ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాయచోటి పట్టణంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మైనార్టీల కోసం షాదీఖానా నిర్మిస్తే దానిపై వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా పూర్తిగా మరుగున పడే విధంగా చేశారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే షాదీఖానా పూర్తి స్థాయిలో మరమతులు చేసి ఆధునిక హంగులతో నూతన షాదీఖానాను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఉర్దూను రెండో బాషగఆ చేసింది కూడా టిడిపినేనని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముబారక్ హుజేర్, ఇర్ఫాన్, షఫీవుల్లా, ఆరీఫ్, భారత్ బిడీ రిజ్వాన్, కరీం, హాజీం, అతావుల్లా, సలీం, నజీర్, షాహుల్ పఠాన్, అర్షద్, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







